క్లుప్తంగా

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కేయూ క్యాంపస్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 9న కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని పరిపాలన భవనంలోని సెనెట్ హాల్‌లో ఉదయం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, విశిష్ట అతిథులుగా ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భిక్షపతిరావు, వరంగల్, హనుమకొండ డీఎంఅండ్‌హెచ్‌ఓలు సాంబశివరావు, అప్పయ్య, కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సారయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన షురూ



మడికొండ: రాంపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం గణపతి పూజతో ప్రారంభమైంది. గ్రామ పురోహితులు జాగర్లపూడి వెంకటరమణ శాస్త్రి, దేశగురువు సర్వేపల్లి విజయభాస్కర్‌రెడ్డి, దాసరి ధనుంజయరెడ్డి మంత్రోత్సరణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, అఖండ కలశారాదన, అఖండ దీపారాధన వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తుహోమం, అవాహిత స్థాపిత దేవతా హోమం, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు



ఖిలా వరంగల్: కరీమాబాద్ రోడ్డుపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9, 10, 11వ తేదీల్లో జరగనున్న మైసమ్మ తల్లి, పోతలింగన్న స్వామి విగ్రహాలు, శిఖర కళ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గణపతి హోమానికి ప్రత్యేక మండపం సిద్ధం చేశారు. కార్యక్రమంలో వొగిలిశెట్టి అనిల్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, గోనెల రాంప్రసాద్, కొమ్మిని రాజేందర్, కోదాటి శ్యాంసుందర్, కోరె కృష్ణ, మెడిది మధుసూదన్, శివమూర్తి, సంజీవ్, రాములు, బాబు, ప్రవీణ్, సంతోష్‌కుమార్, వేముల రాధాకృష్ణ, గడ్డం రమేష్, మాటేటి నరేందర్, వెంకటస్వామి, సంపత్, కొమ్మిని సురేష్, వంగరి సురేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


హన్మకొండ కల్చరల్: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ మంత్రి ప్రగడ హనుమంతరావును హనుమకొండలోని హరితా కాకతీయ హోటల్‌లో తెలంగాణ అర్చక సమాఖ్య జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నకర్, దేవాదాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

డీటీఓ డీడీకి పెన్షనర్ల శుభాకాంక్షలు



హన్మకొండ అర్బన్: హనుమకొండ జిల్లా ట్రెజరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌కుమార్‌ను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం, జిల్లా గౌరవ సలహాదారు ఎస్.రామనర్సింహాచార్యులు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, విద్యాదేవి, మేరి, కార్యదర్శులు సంపత్‌కుమార్, శంకర్‌రావు, శేఖర్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కారు బోల్తా



మడికొండ: ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన సంఘటన మడికొండ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎఫ్‌సీఐలో పని చేస్తున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ధర్మసాగర్ నుంచి కాజీపేట వైపునకు వస్తుండగా మడికొండ కపిల్ హోమ్ వద్ద బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. జేసీబీ సహాయంతో కారును పైకిలేపినట్లు స్థానికులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



ఖిలా వరంగల్: మధ్యకోటలో అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ ఉమ



కాజీపేట అర్బన్: ఆయిల్‌బాల్స్ వేస్తున్న సిబ్బంది



కాశిబుగ్గ: ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ ప్రవీణ్



న్యూశాయంపేట: సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేస్తున్న అటవీశాఖ అధికారులు



వరంగల్ చౌరస్తా: వరంగల్ అబ్బనికుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్, సిబ్బంది

ఖిలా వరంగల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండవచ్చని కార్పొరేటర్లు ముస్కమల్ల అరుణ, దిడ్డి కుమారస్వామి, వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, మరుపల్లి రవి, పోశాల పద్మ తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ 33, 34, 37, 38, 40, 41వ డివిజన్లలో బల్దియా అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం – పచ్చదనంపై గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రెయినేజీలు, రోడ్లపై చెత్త వేయొద్దని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే, ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్కమల్ల సుధాకర్, బైరబోయిన దామోదర్, బిల్లా రాజు, బోగి సురేష్, పోశాల స్వామి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

కాజీపేట అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు కార్పొరేటర్ మామిండ్ల రాజు సూచించారు. 31వ డివిజన్ పరిధిలోని దుర్గాదేవి కాలనీలో డ్రెయినేజీలను శుభ్రం చేయించి రసాయనాలు చల్లించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రాజ్‌కుమార్, లోకనాథం, ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

20, 35వ డివిజన్లలో..

కాశిబుగ్గ: ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని 20, 35వ డివిజన్ల కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, సోమిశెట్టి ప్రవీణ్ సూచించారు. ఆయా డివిజన్లలో గురువారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారులు, నాయకులు డివిజన్లలో తిరుగుతూ నీటి కుంటలు, కాలువల్లో ఆయిల్స్ బాల్స్ వేశారు. దోమల నియంత్రణకు మందు పిచికారి చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేణుకుంట్ల శివకుమార్, శ్రీరాం రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫారెస్ట్ కాంప్లెక్స్‌లో..

న్యూశాయంపేట: హనుమకొండ సుబేదారిలోని ఫారెస్ట్ కాంప్లెక్స్‌లో జిల్లా స్థాయి అటవీశాఖ అధికారులు, సిబ్బంది కలిసి కాంప్లెక్స్‌లోని పరిసరాలను గురువారం శుభ్రం చేశారు. కార్యాలయాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల అటవీ అధికారులు లావణ్య, అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్లు భిక్షపతి, సందీప్‌రెడ్డి, శిరీష, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

వరంగల్ చౌరస్తా: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని అబ్బనికుంటలో వివిధ శాఖలకు చెందిన సిబ్బంది, స్థానికులతో కలిసి పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పంద్రాగస్టు వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాటు చేయాలని హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో స్వాతంత్య్ర వేడుకల ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల కోసం బృందాలను సిద్ధం చేయాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు అందించే విషయంలో ఉత్తమ సేవలు, పారామీటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల శకటాలు, స్టాళ్ల ఏర్పాటు, వివిధ శాఖల పథకాలకు సంబంధించి యూనిట్లు పెద్ద ఎత్తున గ్రౌండింగ్ చేసేలా కార్యాచరణ రూపొందించి జాబితా త్వరగా సమర్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అతిథులను ఆహ్వానించేందుకు ఆహ్వాన పత్రికల్ని రూపొందించాలన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ వై.వి గణేశ్, జెడ్పీ సీఈఓ విద్యాలత, డీఆర్డీఓ నాగపద్మజ, డీపీఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డీఈఓ అబ్దుల్ హై, అగ్నిమాపక అధికారి జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధ్యయనం చేయాలి



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

హన్మకొండ అర్బన్: సీపీఎం ప్రజా బహుళ్య పార్టీగా అవతరించడానికి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ఆందోళన చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు సూచించారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.చుక్కయ్య అధ్యక్షతన పార్టీ హనుమకొండ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్‌రావు మాట్లాడుతూ ప్రజలు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్య, ఉపాధి, విద్య, వైద్య సమస్య, సామాజిక అసమానతలు, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు, రైతు, వ్యవసాయ కూలీల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు ఇలా అనేక రకాల సమస్యలతో విలవిలలాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటన్నిటికి పరిష్కారం చెప్పగలిగేవి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా, మండల శాఖల కార్యదర్శులు, ప్రజా సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యార్డు అభివృద్ధికి నిధుల మంజూరు



యార్డును పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మస్తాన్‌షావలీ గ్రేవ్ యార్డులో వరదనీరు నిల్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకుపోవడంతో అభివృద్ధి పనుల కోసం రూ.5లక్షల నిధులు మంజూరు చేయించినట్లు టీపీసీసీ నాయకుడు మహ్మద్ అయూబ్, 21వ డివిజన్ కార్పొరేటర్ ఫుర్కాన్ తెలిపారు. గ్రేవ్ యార్డును గురువారం సందర్శించి చేపట్టనున్న పనులను అధికారులతో కలిసి గ్రేవ్ యార్డ్ అధ్యక్షుడు మోసిన్ నేతృత్వంలో పరిశీలించారు. నిధులు మంజూరు చేసిన మంత్రి సురేఖ, వరంగల్ మేయర్ గుండు సుధారాణికి ముస్లిం మత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సైపొద్దీన్, అజర్ బాయ్, ఇజాజ్, యాకూబ్‌పాషా, మాజీ కార్పొరేటర్, షాదీఖానా మాజీ చైర్మన్ ఆజాం, గ్రేవ్ యార్డ్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

హన్మకొండ అర్బన్: శ్రావణమాసం మొదటి గురువారాన్ని పురస్కరించుకొని నగరంలోని ఏషియన్ మాల్ సమీపంలోని సాయిబాబా మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసినట్లు మందిర పూజారులు కిషోర్ శర్మ మణిశర్మ, చందు తెలిపారు. ఉదయం మంగళస్నానం, అభిషేకం నిర్వహించి, అష్టోత్తర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం హారతి అనంతరం భక్తులకు అన్నదానం చేసినట్లు వివరించారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు డాక్టర్ సిద్ధార్థ ఉచిత మొబైల్ వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు సదానందం, నిమ్మల శ్రీనివాస్, వేయిగండ్ల రమేష్, పూస సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈఓ, తదితరులు

కాశోజీ సెంటర్: సార్వత్రిక విద్య ఎంతో సులభమైందని, చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా చదవడానికి అవకాశం ఉందని వరంగల్ డీఈఓ వాసంతి తెలిపారు. డీఈఓ కార్యాలయంలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్, ప్రాస్పెక్టస్‌ను ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎం.శంకర్‌రావుతో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ ఏడీ జ్ఞానేశ్వర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్, జీసీడీఓ ఫోరిన్స్, నెక్కొండ ఎంఈఓ రత్నమాల, డీసీఓ సీసీఎస్‌బీ శ్రీనివాస్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌సీసీ శిబిరం



ఫైరింగ్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌సీసీ కేడెట్లు

కేయూ క్యాంపస్: ఎన్‌సీసీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో అంబేడ్కర్ హాస్టల్ భవనంలో శిబిరం కొనసాగుతోంది. గురువారం నాల్గవ రోజు ఎన్‌సీసీ కేడెట్లకు మామునూరులో ఫైరింగ్ శిక్షణ ఇచ్చినట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్‌రామ్ దొరై తెలిపారు. మ్యాప్ రీడింగ్, నాయకత్వ లక్షణాలు, ఆర్మీ బేసిక్స్, ఆర్మ్‌డ్ ఫోర్సుపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. పాయింట్ 22 రైఫిల్‌తో ఫైరింగ్‌లో శిక్షణ, ఆర్మీలో దాని ఉపయోగాల గురించి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు ఆరోగ్య భద్రత, యోగాసనాలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వరకు కేయూలో క్యాంపు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ సతీష్, కెప్టెన్ డాక్టర్ సదానందం, సుబేదారి మేజర్ లెఫ్టినెంట్ గణేష్, సెకండ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ సబిత పాల్గొన్నారు.

సమాజ వికాసానికి పరిశోధనలే గీటురాయి



కేయూ క్యాంపస్: సమాజ వికాసానికి పరిశోధనలే గీటురాయి లాంటివని కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్‌ఎం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. క్యాంపస్‌లోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్‌ఎం విభాగంలో పీహెచ్‌డీ పరిశోధకులతో ఆయన అమెరికా నుంచి వర్చువల్ గురువారం మాట్లాడారు. సమాజ వికాసానికి సామాజిక శాస్త్ర పరిశోధనలు చాలా ముఖ్యమని తెలిపారు. పరిశోధన అంశం ఎంపిక విషయంలో పరిశోధకులు శాస్త్రీయ పద్ధతిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విభాగం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ డేటా సేకరణలో పరిశోధన పద్ధతులు, పరిశోధనపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిశోధకులు పరిశోధనాపరంగా క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారాన్ని నిబద్ధతతో సేకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విభాగం బీఓఎస్ ప్రొఫెసర్ యాదగిరిరావు, అధ్యాపకులు డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సీఐటీయూ నాయకులు

రామన్నపేట: కేరళలో ప్రకృతి బీభత్సంతో నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సాయం అందించేందుకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ట్రాన్స్‌పోర్ట్ అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహబూబ్ పాషా ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు నగరంలోని మండిబజార్‌లో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలతో సర్వం కోల్పోయిన కేరళ వరద బాధితులకు ఆదుకోవడం కోసం ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అప్పాజీ వాణి, జుబేదా, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, ఉడుత మల్లేశం, మార్గం కిరణ్, మురళి, మెహబూబ్, సదానందం పాల్గొన్నారు.

భద్రకాళి బండ్ వాసులకు న్యాయం చేయండి



వినతిపత్రం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

వరంగల్ అర్బన్: భద్రకాళి ట్యాంక్ బండ్, ఫోర్‌షోర్ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ యూజ్ జోన్‌గా మార్చాలని అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు కోరారు. ఈమేరకు బల్దియా సిటీ ప్లానర్ శైలజను బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1997లో బలహీన వర్గాల కోసం 36 ఇంటి స్థలాల కేటాయింపు, అక్టోబర్ 7న 'కుడా' ప్రత్యేక సమావేశాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ఏర్పాటు చేసి, డబ్బులు వసూలు చేసి ఫోర్‌షోర్ బండ్ నిర్మించారని గుర్తుచేశారు. 2018లో చెరువులు, సరస్సుల సంరక్షణ కోసం కమిటీ నియామకం, తెలుగు యునివర్సిటీకి స్థలం, భవన నిర్మాణానికి అనుమతులు జారీ చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మర్రి రవీందర్, సభ్యులు జలంధర్, సంజీవ్, వలబోజు శ్రీనాథ్, బోయిని రవి, శ్రీరామోజు రాము, పారబోయిన సమ్మయ్య, గౌరబోయిన సాయిలు, అవినాష్ తదితరులు ఉన్నారు.

దళిత, గిరిజనులకు బడ్జెట్ పెంచాలి



నిరసన తెలుపుతున్న సంఘాల ప్రతినిధులు

ఖిలా వరంగల్: రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి, ఎస్సీ, ఎస్టీ జనాభా దామాషా ప్రకారం దళిత, గిరిజనుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలని డీహెచ్‌పీసీ సంగీ ఎలేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్ రోడ్డు పంప్ జంక్షన్‌లో కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్, డీబీఎఫ్ దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 20శాతం ఉన్న దళితులకు జనాభా ప్రకారం నిధులు కేటాయించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో 18శాతం జనాభా ప్రతిపాదికనే కేటాయించి కేంద్ర ప్రభుత్వం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ.పది లక్షల చొప్పున చెల్లిస్తేనే పేదల సొంతింటి కల నెరవేరనుందని అన్నారు. కార్యక్రమంలో ఉసిల్ల కుమార్, జన్ను రవి, చుంచు రాజేందర్, కుమార్, రాజేందర్, ఆవుల ఉదయ్, మంద కృష్ణ, దరిపెల్లి కుమార్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ డిపాజిట్లపై అవగాహన



వాకథాన్ నిర్వహిస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

వరంగల్: ఇండియన్ బ్యాంక్ వరంగల్ క్లస్టర్ ఖాతాదారులకు డిపాజిట్లతో నిధుల సమీకరణపై అవగాహన కల్పించినట్లు బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుధీర్‌కుమార్ ద్వివేది తెలిపారు. ఇండియన్ బ్యాంక్ హంటర్ రోడ్డు, అదాలత్ సర్కిల్, ఆర్ట్స్ కళాశాల, బాలసముద్రం, ఏకశిల పార్కు, వరంగల్ మండి బజార్ బ్రాంచ్ మీదుగా ఎస్‌వీఎన్ రోడ్డులోని బ్రాంచ్ వరకు గురువారం వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ 400 రోజుల కాల పరిమితి టర్మ్ డిపాజిట్లపై 7.85శాతం వరకు అధిక వడ్డీని అందిస్తోందని తెలిపారు. వివిధ బ్యాంకింగ్ ఉత్పత్తులకు మెరుగైన నిర్వహణ కోసం బ్యాంక్ ఇటీవల ఇండ్ అండ్ స్మార్ట్ యాప్‌ను ప్రారంభించిందని వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు రాజీవ్ రంజన్, అభిజిత్ వాంఖరే, సందీప్ కుమార్, రాజన్న, వీరన్న, హరినాథ్, బాలా, రవీందర్, నరేష్, గోపిరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్త



అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రతాప్

మడికొండ: సైబర్ నేరాలపై జాగ్రత్తలు ఉండాలని మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ సూచించారు. ఈమేరకు కాజీపేట మండలం మడికొండలోని లోటస్ వేవ్ సఫ్ట్ వేర్ సొల్యూషన్, హెక్సడ్ సొల్యుషన్ సెంటర్‌లో ఉద్యోగులకు గురువారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అర్హులకు రేషన్‌కార్డులు అందజేయాలి

హన్మకొండ అర్బన్: అర్హులైన పేదలకు తక్షణమే తెల్లరేషన్ కార్డులు అందజేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గడ్డం సదానందం డిమాండ్ చేశారు. ఈమేరకు నాయకులతో కలిసి హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ దశాబ్దకాలానికి పైగా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో పేదలు రేషన్‌కు, ఆరోగ్యశ్రీ వైద్యానికి, నేడు రుణమాఫీకి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటిని అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ డివిజన్ నాయకులు అర్షం అశోక్, ఎం.కృష్ణారావు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

కాశోజీ సెంటర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలు పరిష్కరించాలని గురువారం వరంగల్ కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, డివిజన్ నాయకులు మోహన్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ డివిజన్ అధ్యక్షుడు అర్షం సుధాకర్, నాయకులు ఐత ఎల్లయ్య, బి.నరసింహారావు, వంశీ పాల్గొన్నారు.

డైట్ విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారు?

విద్యారణ్యపురి: హనుమకొండ ప్రభుత్వ డైట్ విద్యార్థులకు విద్యాబోధనకు ఉపాధ్యాయులు లేరని, ఈక్రమంలో వారు పరీక్షలు ఎలా రాస్తారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు. ఈమేరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశానికి ఫోన్ చేసి ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ప్రభుత్వ డైట్ విద్యార్థులు గురువారం కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

బుక్‌స్టాల్‌లో రూ.2 లక్షల నగదు చోరీ

ఖిలా వరంగల్: బుక్‌స్టాల్‌లో చోరీ జరిగిన ఘటన ఫోర్ట్ రోడ్డులోని బుధవారం అర్ధరాత్రి జరిగింది. శ్రీనివాస బుక్ స్టాల్ షెట్టర్ తాళాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి కౌంటర్‌లోని సుమారు రూ.2లక్షల నగదును అపహరించారు. బాధితుడు గండె శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

హసన్‌పర్తి: వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదైంది. హసన్‌పర్తి మండలం ఎల్లాపురానికి చెందిన పాడి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మధ్య ఇటీవల భూవివాదం నెలకొంది. మల్లారెడ్డికి కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. జేసీబీ సహాయంతో భూమి వద్ద హద్దులు నిర్ధారిస్తున్న క్రమంలో వాహనాన్ని శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రమాదేవి ధ్వంసం చేశారు. ఈమేరకు బాధితుడు మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలి

వరంగల్: ఈనెల 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లో ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరగనున్న అఖిల భారత సదస్సును విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో కోరారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సదస్సులో వేదిక కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ హరగోపాల్ అధ్యక్షత వహిస్తారని, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉపన్యాసిస్తారని తెలిపారు. 10న సాయంత్రం ఊరేగింపు, బహిరంగ సభ ఉంటుందన్నారు.

నియామక పత్రం అందజేత

రామన్నపేట: నగరంలోని 29వ డివిజన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన బుర్ర శ్రవణ్‌కుమార్‌కు మాజీ కార్పొరేటర్ బుద్ద జగన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు సౌరం బాలు, జన్ను కర్ణాకర్, ప్రవీణ్, రజిని, ప్రేమలత, ఎలీషా, సునీల్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం ఎన్నిక

హసన్‌పర్తి: హసన్‌పర్తి శాఖ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సందెల రాజు, ప్రధాన కార్యదర్శిగా రామంచ మధుకర్, ఉపాధ్యక్షుడిగా రేణుకుంట్ల దుర్గాప్రసాద్, కోశాధికారిగా బొక్క రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కోడెపాక శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా సింగారం బాబును ఎన్నుకున్నారు.